


# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం జనవరి 11 , 2024 10 పేజీలు


## ఆర్కే-న్యూటెక్ గనిపై రక్షణపై అవగాహన

**నస్పూర్, జనవరి 10, నస్పూర్ మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిపై గనుల్లో పాటించాల్సిన రక్షణ సూత్రాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై బెల్లంపల్లి రీజియన్ జీఎం(రక్షణ)కె.హరినారాయణ గుప్తా అవగాహన కల్పించారు.బుధవారం గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరికీ గనుల్లో జరిగే ప్రమాదాలపై పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిఒక్కరూ తప్పకుండా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మానవ ప్రమేయ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగులతో కలసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రూపు ఏజెంట్ మాలోత్ రాముడు, గని ఎస్ఓఎం శ్రీ స్వామిరాజు,రక్షణాధికారి కొట్టె రమేష్, సంక్షేమాధికారి పాల్ సృజన్, ఇంజినీర్ కృష్ణ, వెంటిలేషన్అధికారి చంద్రమౌళి , సర్వే అధికారి పిచ్చేశ్వర్రావు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంధుల జీవితంలో వెలుగు నింపిన "లూయిస్ బ్రెయిలీ"




2 /లో

## ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి


**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బేటి బచావో - భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బుధవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ-మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ అధికారిని సావిత్రితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలు ఆరోగ్యాంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో ముందుంటారని అందరు పౌష్టికహారం తీసుకోవాలని, ఎవరు కూడా రక్తహీనతకు గురి కాకుండా సమయపాలన పాటిస్తూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్రావ్, ఎంపీపీ మల్లికార్జున, వైద్య ఆరోగ్యశాఖ ఉపవైద్యాధికారి సుధాకర్ నాయక్, జిల్లా విద్యాధికారి అశోక్, డి . హెచ్.ఈ.డబ్ల్యు. సిబ్బంది, పాఠశాల ఎస్.ఓ. నలంద, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## అభయహస్తం

**ఆరు గ్యారెంటీలకు అప్లై చేశారా..**
**బీ అలర్ట్!**
**ఫోన్ చేసి ఓటీపీ అడుగుతారు..**
**చెప్పారో డబ్బులు గల్లంతే**
**దరఖాస్తుదారులపై సైబర్ నేరగాళ్ల నజర్ ప్రజలకు పోలీసుల ముందస్తు హెచ్చరిక**






**ఆదిలాబాద్,**

**జనవరి 09 సూర్య మేజర్ న్యూస్,**

ఆరుగ్యారెంటీల దరఖాస్తుదారులను పోలీసులు అలర్ట్ చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసే అవకాశం ఉందని ముందుగానే హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలువురికి ఈ తరహా ఫోన్లు రావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పోలీసులు చర్యలు చేపట్టారు.తెలంగాణ ప్రజలారా అలర్ట్..! ప్రజాపాలనకు దరఖాస్తు ఇచ్చారా..? మీకు పథకాలు మంజూరు చేస్తామని చెప్పి మొబైల్ ఓటీపీ అడిగే అవకాశం ఉంది. ఓటీపీలు చెప్పకండి డబ్బులు పోగొట్టుకోకండి' అంటూ అప్రమత్తం చేస్తూ వాట్సాప్ గ్రూపులలో పోలీసులు సైబర్ క్రైమ్ హెచ్చరిక పోస్టర్లు పోస్ట్ చేశారు.

**నిజామాబాద్ జిల్లాలోని బర్థిపూర్ గ్రామానికి చెందిన లావణ్య ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తు చేసుకోగా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటీపీ అడిగి పది వేల రూపాయలు దోచేశారు.**



### ఇప్పటికే పలువురికి ఫోన్లు..

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు మంజూరైందని, లేదా మంజూరు చేయిస్తామంటూ మొబైల్ ఓటీపీ అడుగుతూ చాలామందికి ఫోన్ కాల్స్ వచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. తస్మాత్ జాగ్రత్త అంటూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఎవరికైనా ఇలాంటి కాల్స్ వచ్చినా..పొరపాటున ఓటీపీ చెప్పినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. కాగా ప్రజాపాలన దరఖాస్తుకు శనివారంతో గడువు ముగియగా దాదాపు కోటి 25 లక్షల అప్లికేషన్లు వచ్చిన సంగతి తెలిసిందే.

సూర్య



# అంధుల జీవితంలో వెలుగు నింపిన "లూయిస్ బ్రెయిలీ"

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**

అంధుల కోసం లిపిని సృష్టించి అంధుల జీవితంలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 215వ జయంతివేడుకలలో జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేయడం జరిగిందని, ఈ కారణంగా నేటి ప్రపంచంలో 4వ తరగతి ఉద్యోగ స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు అన్ని రంగాలలో అంధులు రాణిస్తున్నారని, ఈ నేపథ్యంలో తన బ్యాచ్లో అజయ్ అరోరా ఐ.ఎ.ఎస్. ఉన్నారని గుర్తు చేసుకున్నారు. తాను పడిన ఇబ్బంది వేరెవరూ పడకూడదనే ఉద్దేశ్యంతో భవిష్యత్తు పరిణామాలను ఆలోచించి బ్రెయిలీ లిపిని సృష్టించి అంధుల జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. నిరుద్యోగ అంధుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, బ్యాంకర్ల సమన్వయంతో రుణ సదుపాయం కల్పించి ఆర్ధికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అంధ దివ్యాంగులకు బ్రెయిలీ పుస్తకాలు, ఉపకరణాలు అందించేందుకు దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం బ్రెయిలి క్యాలెండర్ ఆవిష్కరించి, కేక్ కట్ చేసి అంధులకు శాలువాలతో సత్కరించి, ఉపకరణాలు పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# భారీసంఖ్యలో హస్తం పార్టీలోకి వలసలు

## ... నిర్మల్ బయలుదేరి వెళ్లిన నాయకులు

**ఆదిలాబాద్ ,జనవరి 10 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క రాకతో గత సంవత్సర చేదు జ్ఞాపకాలను మరిచిపోయి నూతన సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి. నియోజకవర్గం పై తన పట్టు నిలుపుకుంటు, పార్టీ బలోపేతం దృష్టి పెట్టారు. పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తున్నారు. వచ్చే ఎన్నికలు ఏవైనా విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఇంఛార్జి మంత్రి సీతక్క, అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డిల జాయింట్ ఆపరేషన్ తో ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ కీలక నేతలు పార్టీలో చేరగా బుధవారం పెద్ద సంఖ్యలో బీఆర్ ఎస్ పార్టీకి చెందిన గిరిజన సర్పంచులు, యంపీటీసీలు,ఐటీడీఏ డైరక్టర్లు ఆయన ఆధ్వర్యంలో నిర్మల్ బయలు దేరి వెళ్ళి అక్కడ జిల్లా నేతల,కార్యకర్తల సమీక్షా సమావేశానికి హాజరైన మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ,ఆదిలాబాద్ బీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ , నిర్మల్ ,ముథోల్ ,బోథ్ నియోజకవర్గ ఇంఛార్జీలు కంది శ్రీనివాస రెడ్డి ,శ్రీహరిరావు,నారాయణ రావు పటేల్ ,ఆడె గజేందర్,ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ సీనియర్ నాయకులు బాలూరి గోర్ధన్ రెడ్డి ,తుమ్మల వెంకట్ రెడ్డి,ఫైజుల్లా ఖాన్ ,రాందాస్ నాక్లే సామ రూపేష్ రెడ్డి , మైనారిటీ నాయకులు ఎం.ఏ షకీల్,రుక్మ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంకడే, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంజయ్ గుండవర్,ఎస్.టి సెల్ మండల అధ్యక్షులు మడావి చంద్రకాంత్,అల్లూరి అశోక్ రెడ్డి,అల్లూరి భూమరెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రేపటినుండి జంగో లింగో దీక్షలు ప్రారంభం

**ఇంద్రవెల్లి జనవరి,10 సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీలు అత్యంత పవిత్రంగా భావించే జంగో, లింగో దీక్షలను ఈ నెల 12నుండి స్వీకరించనున్నట్లు జంగో లింగో ఘూన్ సంస్థాన్ పీఠాధిపతి కుంరం భగవంత్ రావ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జైనూర్ మండలం జంగావ్ గ్రామంలోని దీక్ష భూమి ఆలయంలో ఆత్రం కిషన్ రావ్ దీక్ష గురు చేతుల మీదుగా ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమనిష్టలతో దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. దీక్ష స్వీకార్ణనికి తెలంగాణ రాష్ట్రం తోపాటు మహారాష్ట్రనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిపారు. వారితో జంగో లింగో ఘున్ సంస్థ న్ అధ్యక్షులు ఆత్రం రఘునాథ్, మాడవి రాజేశ్వర్, పెందుర్ హరిదాష్, వున్నారు.

# సిఏ ఫలితాలలో సత్తా చాటిన నవ్యశ్రీ

**మందమర్రి టౌన్, జనవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రికి చెందిన నవ్య శ్రీ ఇటీవల విడుదలైన సిఎ చార్టెడ్ అకౌంట్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబర్చి తన సత్తా చాటుకుంది. సింగరేణి కార్మికుడు వీర వేణి రాజయ్య మంగ దంపతుల కూతురు నవ్యశ్రీ సీఏ లో ఉత్తీర్ణత సాధించి సరస్వతి దేవి అక్కున చేర్చుకుంది. మందమర్రి పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో విద్యను అభ్యసించి, హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి, సిఎ గ్రూప్ వన్ లో విజయం సాధించి సిఎ గ్రూప్ టు లో స్వల్ప మార్కులతో అవకాశం కోల్పోయినప్పటికి మరల అకుంఠిత దీక్షతో ప్రయత్నం చేసి సిఏ గ్రూప్ 2 లో అధిక మార్కులతో చార్టెడ్ అకౌంట్ గా ఉత్తీర్ణత సాధించి మందమర్రి పట్టణానికి పేరు సంపాదించింది నవ్య శ్రీ. సిఏ ఉత్తీర్ణత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# పురుషోత్తమరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**బెజ్జూర్ ,జనవరి 9, సూర్య మేజర్ న్యూస్.**

బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో బుధవారం స్వర్గీయ పాల్వాయి పురుషోత్తమరావు స్మారక క్రికెట్ టోర్నమెంటును ఎస్ఐ విక్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని,క్రికెట్ టోర్నమెంటును ఎల్కపల్లి యువత నిర్వహించడం అభినందనీయమన్నారు.యువకులు క్రీడా స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలని,క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్వాయి శ్రావణ్ రావు,కొండ్ర మనోహర్ గౌడ్,భాస్కర్ రాజు,సామల తిరుపతి,ఉమ్మెర బాలకృష్ణ,మెస్రం రాజారామ్,జావీద్,సంతోష్,రాకేష్,కృష్ణ,రవి,నీలేష్,తిరుపతి,మహేం దర్,సురేష్,రాజు,వెంకటేష్,చిరంజీవి క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐ విక్రం

## క్రీడా పోటీల్లో యువతకు ప్రోత్సహిస్తున్న నాయకుడు నాతరి స్వామి



**బెల్లంపల్లి ,జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి పట్టణం ఏఎంసి. గ్రౌండ్ నందు టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వినర్ నాతరీ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న నాతరీ స్వామి బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సూపర్ నాకౌట్ మ్యాచ్ నందు పాలుగోన్నా తాజ్ బాబా సేవా సమితి అధ్యక్షులు ఉస్మాన్ ఈ కార్యక్రమంలో కనుకుంట్ల రాజేష్, నాతరీ మూర్తి, జూపల్లి రాజకుమార్ తదితరులు పాలుగోన్నారు.నాతరీ స్వామి యువతను ప్రోత్సహించడంలో ముందు వుంటారు పలు సేవా కార్యక్రమంలు చేస్తున్న నాతరీ స్వామికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఇంకా ఇలాంటి ఎన్నో కార్యక్రమంలు తను చేయాలి అని వారికి అన్ని రకాలుగా మద్దత్తు ఎప్పుడు ఉంటుంది అని వారు తెలిపారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు చేయిస్తున్న కమిషనర్



**బెల్లంపల్లి జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమ దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. మున్సిపల్ శాఖకు సంబంధించిన సిబ్బందితో పాటు ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు విధుల్లో నిమగ్నమై ఆన్లైన్ నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ భుజంగారావు దగ్గరుండి పర్య వేక్షిస్తున్నారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు అప్పగించిన పనులను త్వరగా చేసి ప్రభుత్వానికి అనుకున్న సమయానికి డాటా అందిస్తామని వారు అన్నారు. గంట గంటకు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సంబంధిత అధికారులకు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**-దోపిడి విధానాలకు బీజేపీ అనుకూలం**
**-కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి**
**-పోడు భూములన్నింటికీ పట్టాలు అందించాలి**
**- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వేస్లీ**

**అదిలాబాద్,జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వేస్లీ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోవడంతో పాటు నియంతృత్వ ధోరణి అవలంభించడంతో ఎన్నికల్లో ఓడిపోయిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన పార్టీ ప్లీనం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దోపిడి విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికులు, కర్షకుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. దేశంలో కొద్ది మంది దగ్గరే సంపద పోగు కావడంతో నిరుద్యోగం, దారిద్ర్యం పెరుగుతోందని, పేదరికం పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని ఏడాదికి వెయ్యి మంది హత్యకు గురవుతున్నారని పేర్కొన్నారు. దేశంలో అనేక దారుణాలు కొనసాగుతున్నాయని చెప్పారు.




**సీఎంను కలిసి విన్నవించాం**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిసినట్లు పేర్కొన్నారు. గత సర్కారు 13లక్షల ఎకరాల పోడు భూములకు గాను కేవలం 3లక్షల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. మిగిలిన వాటికి పట్టాలు అందించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడంతో పాటు ఉద్యోగాలు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలకు ఇండ్లు లేవని గుర్తించామని, సీపీఎం ఆధ్వర్యంలోనే లక్ష కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నాయని ఇలాంటి వారందరికీ ఇంటి పట్టాలు అందించడంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని తాజాగా ఏర్పడిన ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు.అనంతరం సీసీఐ పరిశ్రమను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్చార్జి బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు లంకా రాఘవులు, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల, సురేందర్, నాయకులు శకుంతల, జమున తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పత్రాలను అందించిన జీఎం

**మందమర్రి టౌన్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

పదోన్నతి పొందిన నలుగురు ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్స్ పత్రాలను బుధవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకుడు సాంబశివరెడ్డి, డివై పిఎం సత్య బోస్, ఓఎస్ రాజలింగు పాల్గొన్నారు.



# అంగన్వాడీలపై ఏపి ప్రభుత్వ నిర్భంధాన్ని ఆపాలి

**-అంగన్వాడీలతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి**

**ఆదిలాబాద్,జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్లో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా బుధవారం తెలంగాణా అంగన్వాడీ టీచర్స్&హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ఆ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి, అలాగే అంగన్వాడీలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన ఎస్మా నిర్బంధాన్ని ఈ ప్రభుత్వం విరమించుకోవాలి.అలాగే అంగన్వాడీలతో చర్చలు జరిపి సమ్మె విరమించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత , సిఐటియు కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఉపాధ్యక్షులు,లింగాల చిన్నన్న, అంగన్వాడీ ఉపాధ్యక్షులు పార్వతి, అంగన్వాడి నాయకులు, సుభద్ర, గంగమ్మ, రేణుక, కౌసల్య, పార్వతి, కళ్యాణి, ప్రేమల , శ్యామల, రత్న, మొదలగు నాయకులు, పాల్గొన్నారు.



## శనగ పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య

**నేరడిగొండ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని సావర్గం గ్రామం లోని శనగ పంటను జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో శనగ పంట అత్యధికంగా పండిస్తున్నారని సూచించారు. శనగలో కొన్ని చోట్ల శనగ పచ్చ పురుగు/ లద్దె పురుగు సోకింది అన్నారు.నివారణకు నోవల్యురాన్ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందులను పిచికారి చేసుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి భాస్కర్,ఎ ఇ ఓ జైపాల్, రైతులు నారాయణ ,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఓపెన్ టెన్త్,ఇంటర్ ప్రవేశాలు

**కుంటాల,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**



నేటితో ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ ప్రవేశాలు ముగియనున్నాయని కుంటాల మండల ఉన్నత పాఠశాల ఓపెన్ విద్య కోఆర్డినేటర్ వాటోలి ముత్యం,అసిస్టెంట్ కోఆర్డినేటర్ సగ్గం గంగాధర్ అన్నారు. అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థులు కుంటాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.మరిన్ని వివరాలకు 8555838196 నంబర్‌కు సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆధార్ కేంద్రాలను పెంచాలని జనసేన పార్టీ డిమాండ్




**భైంసా,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**

ముదోల్ నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను పెంచాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకేట మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాలకు,ఆరు గ్యారంటీల హామీలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి కావడంతో మీసేవ కేంద్రాల వద్ద రద్దీ పెరిగి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అలాగే ముధోల్ నియోజకవర్గంలో సరిపడా ఆధార్ నమోదు కేంద్రాలు లేకపోవడంతో ప్రజలు టోకెన్ల కోసం కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వం స్పందించి ఆధార్ నమోదు కేంద్రాలను పెంచాలని కోరారు.

# ఆర్థికంగా అభివృద్ధి చెందేలా నిరుద్యోగ యువతను ప్రోత్సహించాలి

❖ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్థికంగా అభివృద్ధి చెందేలా జిల్లాలోని నిరుద్యోగ యువతను ప్రోత్సహించడంతో పాటు జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ నూతన శాఖను బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర్రావు, శాఖ మేనేజర్ ఒమర్ ఫరూఖ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ ఎన్నో విధములైన సేవలతో విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు, రైతులకు రుణ సదుపాయం కల్పిస్తూ ఆర్థిక చేయూత అందించడంతో పాటు బ్యాంకింగ్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తుందని, నస్పూర్లో బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువత, పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఈ శాఖతో కలిపి 6 శాఖలు ఉన్నాయని, మంచిర్యాల పరిధిలో 3 శాఖలతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని

## మంత్రికి వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**భైంసా,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ధనసరి అనసూయ సీతక్కకు,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ ఉద్యమంలో అమరుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని,ఉద్యమములో పాల్గొన్న ఉద్యమకారుడిని గుర్తించడం కోసం ప్రత్యేకమైన కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్న 250 గజాల ఇంటి స్థలాన్ని మరియు ఉద్యమకారుల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కొట్టే శేఖర్,నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ ముప్కం రామకృష్ణ గౌడ్,నిర్మల్ జిల్లా నాయకులు చాకేటి లస్మన్న,నిర్మల్ నియోజకవర్గం అధ్యక్షులు సామ కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు జాదవ్ పుండ్లిక్ రావు పటేల్,తెలంగాణ షరీఫ్,భోజరెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,అజీమ్,కోత్తూర్ శంకర్, శ్రీనివాస్,పాలకుర్తి కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలో పోటీపడాలి అంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బజార్ హత్నూర్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్,**

ప్రపంచంలో పోటీపడాలి అంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎంపీ గోడం నగేష్ అన్నారు.బుధవారం బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో కంప్యూటర్ పరిజ్ఞన గది, నూతన



కంప్యూటర్లను మాజీ ఎంపీ గోడం నగేశ్,బోథ్ ఎమ్మెల్యే అనిల్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి అంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం అని అన్నారు.నేటి సమాజంలో చదువు ఎంత అవసరమో సాంకేతిక పరిజ్ఞానం అంతే అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బోథ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సుడిగాలి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- పలు పాఠశాలల సందర్శన**



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి**
**జనవరి 10 సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,బుధవారం నియోజకవర్గంలోని భీంపూర్, బజార్ హత్నూర్,బోథ్ తదితర మండలాల్లో సుడిగాలి పర్యటన చేపట్టి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.బజార్ హత్నూర్ మండలంలోని ఏసాపూర్ గ్రామానికి ఒక్క కోటి రూపాయలు వ్యయంతో నూతన బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. 20 లక్షల వ్యయంతో గులాబ్ తాండా గ్రామపంచాయితీ భవనాన్ని ,మాజీ మంత్రి మాజీ ఎంపీ.గోడం నగేష్ కలిసి ప్రారంభించారు.అదేవిధంగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో కంప్యూటర్ పరిజ్ఞాన గది నూతన కంప్యూటర్లను ,ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచంతో పోటీ పడాలి అంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం అని అన్నారు నేటి సమాజంలో చదువు ఎంత అవసరమో అంతే సాంకేతిక పరిజ్ఞానం అవసరం అని అన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళ కృషి చేస్తామని అన్నారు ప్రతి మారు ములా గ్రామాలకు రోడ్డు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా అదిలాబాద్ - అడెల్లి రోడ్డు ఏదైతే ఉందో అది కూడా మోర?ండి నుండి బరంపూర్ వరకు రోడ్డు కూడా త్వరలోనే మంజూరు అయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ,వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి

**◈ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి. 10 జనవరి, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (జన్ మన్) పథకం ద్వారా బలహీన గిరిజన సమూహాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని లక్ష్యంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని జైనూర్ మండలం గౌరి కొలాం గూడలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ద్వారా గిరిజనాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి గిరిజనుడికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాను అందించడం జరుగుతుందని, కె . సి.సి. రుణాలు, పి పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై, అటల్ యోజన, సుకన్య సమృద్ధి యోజన బీమా పథకాలను పొందవచ్చని, ఇది ప్రభుత్వ పథకాల డి. బి.టి. క్రెడిట్‌కు ఉపయోగించవచ్చని తెలిపారు. ఖాతా ఆవశ్యకత, ప్రయోజనాలపై వివరించారు. ఈ ప్రత్యేక శిబిరాలు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు పథకాల కోసం లబ్ధిదారుల నమోదును సులభతరం చేస్తాయని, పీవీటీజీ ప్రజలకు కూడా ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ప్రారంభించనున్న జన్ మన్ పథకాన్ని వినియోగించుకోవాలని, పి.వి.టి.జి. నివాసాలకు గ్యాస్ కనెక్షన్లు, ఆధార్ కార్డులు, ఇళ్లు, ఆయుష్మాన్ అందించడమే ఈ పథకం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎఫ్ఎల్ సిబ్బంది, సర్పంచ్, జీపీ కార్యదర్శి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**◆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**అదిలాబాద్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**




గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉట్నూర్ లోని కెబి కాంప్లెక్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఐటిడిఎ పిఓ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి ఆదిలాబాదు, కొమురం భీం అసిఫాబాదు జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా కమిషనర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాల సంఖ్య ను పెంచాలని అన్నారు.ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించాలని, అలాగే అవసరమైన సామాగ్రిని సమకూర్చుకోవాలని అన్నారు.ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం - జన్మన్) కార్యక్రమంలో భాగంగా ప్రతి పివిటిజి కుటుంబాలకు ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భరత్ పథకాలను అమలు చేయాలనీ అన్నారు. ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వివిధ రకాల చెకప్ లను నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రుల వారిగా ప్రసవాలు,అందిస్తున్న వైద్య చికిత్సలపై సమీక్షించారు.అనంతరం కెబి కాంప్లెక్ ప్రాంగణంలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు.అనంతరం ఉట్నూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేయాలనీ అధికారులు, ఆపరేటర్ లకు సూచించారు.ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆదిలాబాదు, కెబి ఆసిఫాబాద్ జిల్లాల వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, పిహెచ్ఓ సందీప్, ఎంపీడీఓ తిరుమల, తదితరులు, పాల్గొన్నారు.



## బేటి బచావో బేటి పడావో మెగా హెల్త్ చెకప్

**బెజ్జూర్ ,10 జనవరి, సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ చెకప్ ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండడానికి డాక్టర్ సుజాత పలు సూచనలు తెలియజేశారు.అనంతరం విద్యార్థినుల రక్త నమూనాలను సేకరించారు.ఈ రక్త నమూనాలను పరిశీలించి పిల్లల్లో ఉన్న లోపాలను గుర్తించి తగు పోషకాలు అందించనున్నట్లు పాఠశాల ఎస్ఓ అరుణ తెలిపారు.జిల్లా విద్యా,వైద్య ఆరోగ్య మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరీక్షలు నిర్వహిస్తుందని విద్యార్థులకు దీనివల్ల మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపిటిసి పర్వీన్ సుల్తానా జావిద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్లు దిలీప్ కుమార్,రోజా,ఏఎన్ఎం శిరీష,కెజీబీవీ ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఏసీబీ అధికారులకు చిక్కిన రెవెన్యూ అధికారులు

కడెం,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్




నిర్మల్ జిల్లా కడెం తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు,తొమ్మిది వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన తాసిల్దార్ రాజేశ్వరి, డిప్యూటీ తాసిల్దార్ చిన్నయ్య,అవినీతికి పాల్పడిన కడెం తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ ను కరీంనగర్ ఏసీబీ కోర్టుకు తరలించనున్న ఏసిబి డిఎస్పి రమణమూర్తి. వివరాల్లోకి వెళ్తే నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి



ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన లాసెట్టి రాజన్న తన 35 గుంటల భూమి ఎట్టా కొరకు కడెం తాసిల్దారును సంప్రదించగా 15,000 రూపాయలు లంచం ఇవ్వాలని ఎమ్మార్వో రాజేశ్వరీ డిమాండ్ చేశారు. దీంతో బాధిత రాజన్న తన వద్ద 9 వేల రూపాయలు మాత్రమే ఉన్నాయని తహశీల్దారుతో బేరాలు ఆడి,9 వేల రూపాయలకు బేరం కుదుర్చుకుని,బుధవారం పట్టా ఉండడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో,ఏసీబీ అధికారుల సలహాలు సూచనలతో సంబంధిత డబ్బులు ఎక్కడ ఇవ్వాలని తాసిల్దార్ రాజేశ్వరిని బాధితుడు అడగగా డిప్యూటీ ఎమ్మార్వో చిన్నయ్యకు ఇవ్వమని సూచించడంతో సంబంధిత డబ్బులు డిప్యూటీ తాసిల్దార్ చిన్నయ్యకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన తాసిల్దార్ ,డిప్యూటీ తాసిల్దారును కరీంనగర్ ఏసిబి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. అవినీతికి ఎవరు పాల్పడిన ఏసీబీని ఆశ్రయించాలని వారు సూచించారు.

# పిఆర్టియు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

బెజ్జూర్ ,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్



బెజ్జూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక బుధవారం పిఆర్టియు మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు శ్యాంసుందర్, తిరుపతి సమక్షంలో గౌరవ అధ్యక్షులుగా అరుణ,ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్,ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్,రవీంద్ర,లావణ్య,మహిళా ఉపాధ్యక్షులుగా అనిత,కార్యదర్శులుగా లావణ్య,నాగమణి,దేవకిషన్,మహిళా కార్యదర్శిగా ప్రియాంక,మీడియా కన్వీనర్ గా రవిలు ఎన్నుకోబడ్డారు.

# గ్రామా అభివృద్ధికి కృషి.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## - గ్రామ పంచాయితీ భవనం ప్రారంబోత్సవం

బజార్ హత్నూర్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్

గ్రామ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.బుధవారం బజార్ హత్నూర్ మండలంలోని గులాబ్ తండాలో 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయితీ భవనాన్ని మాజీ మంత్రి గోడం నగేష్‌తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తామని అన్నారు. ప్రతి మారు మూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా అదిలాబాద్ నుండి అడెల్లి వరకు రోడ్డు విద్దెతే ఉందో అది కూడా చేస్తామన్నారు. అలాగే మోరండి నుండి బరంపూర్ వరకు రోడ్డు మంజూరు అయ్యే విధంగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధుల,నాయకులు ,వివిధ శాఖల అధికారులు,గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆరెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లా కేంద్రంలో వడ్డే ఓబన్న, జయంతి ఉత్సవాలు

ఆదిలాబాద్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్

వడ్డే ఓబన్న, జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ ఉదయం 11 గంటలకు వడ్డే ఓబన్న, జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ నందు సమస్త వడ్డెర కుల ప్రజలు, బి.సి. ప్రజలు నాయకులు విచ్చేసి ఇట్టి జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు.

# విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## -ఘనంగా సెంట్ థామస్ పాఠశాల అన్యల్ స్పోర్ట్ కార్యక్రమం

బోథ్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్




విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ చదువులు చదివి ఉన్నత శిఖరాలను, అధిరోహించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని పొచ్చర ఎక్స్ రోడ్డు వద్ద సెంట్ థామస్ పాఠశాల అన్యల్ స్పోర్ట్ మిట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల



సిబ్బంది ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికి శాలువా పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. క్రీడలతో మానసిక కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంధ్య రాణి బోథ్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్:

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిద్దార్థ నగర్ సీనియర్ సిటిజన్ హాల్, దమ్మాయిగూడలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు దండంరాజ్ రాంచందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ "ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్"కన్వీనర్ పి.కె.సింగ్ రాథోర్ పిలుపు మేరకు కోల్ కత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం,కొత్తగూడెం లోని సింగరేణి కాలరీస్ కంపెనీ హెడ్ ఆఫీస్ ముందు కోల్ పెన్షనర్ల ప్రధాన సమస్యలైన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్-1998 పథకం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్షించి,సవరించి కరువు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని,ఉద్యోగులకు, అధికారులకు సీపీఆర్ఎంఎస్(కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం) మెడికల్ కార్డులో ఒకే విధానం అమలు పరుస్తూ అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు భారత దేశంలోని ముఖ్య నగరాల్లోగల కార్పొరేట్ ఆసుపత్రుల్లో సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ అనుసంధానం చేయాలని విశ్రాంత ఉద్యోగులకు స్వంత ఇంటి నిర్మాణం కొరకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని. విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు,రాష్ట్ర ప్రభుత్వ ఆసరా వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలనే సమస్యల పరిష్కారానికై 2024 జనవరి 22 సోమవారం ఉదయం11 గంటలకు జరిగే ధర్నాలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో కొత్తగూడెం కు తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.బీరయ్య,సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు,గీస కనకయ్య,ముఖ్య సలహాదారులు టి.ఉమాకర్,ఎస్.లక్ష్మీ నారాయణ,రాజ నర్సు,జయంత్ కుమార్ ,కొమ్ము సమ్మయ్య, రాజేశం పాల్గొన్నారు.



# ఓటు లాంటిది ఇంకొకటి లేదు - నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను

## -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**
ఈ నెల 25వ తేదీన 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవంలో "ఓటు లాంటిది ఇంకొకటి లేదు – నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఆడియో, వీడియో సందేశాల ద్వారా రాబోవు ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు వారి కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేసి సంబంధిత సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత కార్యక్రమాలను కొవిడ్ నిబంధనలను పాటిస్తూ పోలింగ్ కేంద్రం స్థాయి నుండి చేపట్టాలని, నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారిని సన్మానించి, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని కోరారు.

# ఖోడద్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ హిందీ దినోత్సవం

**ఆదిలాబాద్ జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**
తలమడుగు మండలం ఖోడద్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులేని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, ఉపాధ్యాయ బృందం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా హిందీ యొక్క గొప్పతనాన్ని



విశ్వ గురువుగా హిందీ అందిస్తున్న సేవల్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసుదేవ్, డి. సురేఖ, ఎస్. సురేఖ, కిరణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

## -జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 జనవరి సూర్య మేజర్ న్యూస్**
జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ సమీపంలోని జాతీయ



రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగాపూర్ లో నిర్వహించే జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని, మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

# రాజకీయ లక్ష్యంతోనే కుల సంఘాలు భలోపేతం

## -మున్సిపాలిటీ, గ్రామ స్థాయి ఎన్నికల్లో కాపులు ఐఖ్యత ప్రదర్శించాలి

## -జిల్లా స్థాయి మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

**నస్పూర్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులు అంతా ఐఖ్యతతో బలోపేతం కావాలని, రాజకీయ లక్ష్యంతోనే కుల సంఘాలు బలోపేతం అవుతాయని తెలంగాణా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు. బుధవారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి భాస్కరి రాజేశం అధ్యక్షతన జిల్లా మున్నూరు కాపు కులస్తుల సర్వసభ్య ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2024 క్యాలెండర్ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, యూత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి సురేశ్ లతో కలిసి క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మున్నూరు కాపులు ఐఖ్యతో ఉంటే రాజకీయంగా రానించ




గలుగుతారన్నారు. రాజకీయ చైతన్యం, ఐఖ్యతతోనే సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. రానున్న మున్సిపాలిటీ, గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మంది కాపు ప్రజాప్రతినిదులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులను ఐఖ్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు పదాల రవిందర్, సకినాల నర్సయ్య, మైదం రామకృష్ణ, వార్డు కన్వీనర్లు గాండ్ల ఆంజయ్య, పానగంటి సత్తయ్య, బొడ్డు తిరుపతి, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మన్, కర్నె శ్రీనివాస్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, సీపతి సదయ్య, అగ్గు సాగర్, సోమిశెట్టి సాయి, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, అర్రవెల్లి రవీందర్, సిద్దం లింగయ్య పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న జిడిఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం

**భైంసా,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలంలోని చుచుంద్ గ్రామానికి చెందిన చింటూ నవంబర్ నెలలో లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామ సమీపంలో బైక్ నుంచి అదుపు తప్పి పడిపోవడంతో బాధితుడి కాలు విరగడమే కాకుండా తీవ్ర గాయలై ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. ప్రైవేట్ వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించగా బాలుడు అనాథగా ఉన్నట్లుగా తేలింది. బాలుడి తల్లిదండ్రులు లక్ష్మీ,భూమేష్లు మనస్పర్థల కారణంగా విడిపోయి ఉంటున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం లక్ష్మీ అగ్ని ప్రమాదం బారిన పడి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా,తండ్రి భూమేష్ జాడలేకుండా ఉన్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో బాలుడు కడు పేదరికంతో కాలం వెళ్లదీస్తున్న కురువృద్ధుడైన తాతా నర్సయ్య వద్ద ఉంటున్నట్లుగా గుర్తించారు. అయితే బాలుడి ప్రమాద సమాచారం తెలుసుకున్నప్పటికి తాతతో పాటు ఎవరు పట్టించుకోలేదు. పరిస్థితిని గుర్తించిన జీడీఆర్ మెమోరియల్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకుడు డా.అనిల్ కుమార్ జాదవ్,ఆసుపత్రిలోని అర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ప్రీతమ్తో చర్చించి ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే అపస్మారక స్థితికి చేరుకుంటున్న బాలుడిని తమ ఆసుపత్రికి తరలించి ఉచిత వైద్య సేవలు అందించారు. విరిగిన కాలుకు శస్త్ర చికిత్స నిర్వహించడంతో పాటు అవసరమైన ఇతర వైద్య సేవలు ఉచితంగానే అందించాడు. బాలుడు పూర్తి స్థాయిలో కొలుకునేంత వరకు తమ వద్దనే ఉంచుకొని సేవలు అందించారు. ఉచిత వసతితో పాటు భోజన సదుపాయం సైతం కల్పించారు. రెండు నెలల అనంతరం పూర్తి స్థాయిలో కొలుకున్న బాలుడు బుదవారం తన తాత వద్దకు వెళతానని ఆసుపత్రి నిర్వాహకులకు తెలిపాడు. దీంతో ఆసుపత్రి ఎండీ డా.అనిల్ కుమార్ జాదవ్, డాక్టర్ ప్రీతం బాలుడికి అవసరమైన మెడిసిన్స్తో పాటు కొంత మేర నగదును అందించి గ్రామానికి పంపించారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బాలునికి తమ వద్దనే ఉపాధి అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అనాధ బాలునికి ఆసుపత్రి యాజమాన్యం చేసిన ఉచిత సేవలకుగాను చుచుంద్ గ్రామస్తులు,భైంసా పట్టణవాసులు అభినందించారు.





## మాతా శిశు ఆసుపత్రి సేవలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి...రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ కమీషనర్ ఆర్.వి. కర్ణన్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని కాలేజ్‌రోడ్డులో కొనసాగుతున్న మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం



చేసి ఆసుపత్రి సేవలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్‌లో గల మాతా శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, సివిల్ సర్జన్ రెసిడెంట్ వైద్యాధికారి డా.భీష్మ, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. జి.సి. సుబ్బారాయుడుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య-ఆరోగ్యశాఖ కమీషనర్ మాట్లాడుతూ గర్భిణులు, పసిపిల్లలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన మాతా శిశు ఆసుపత్రి ద్వారా విశిష్ట సేవలు అందించడం జరిగిందని తెలిపారు. వైద్య సేవలు మరింత విస్తృతం చేసి వేగవంతంగా అందించేందుకు 205 కోట్ల రూపాయల వ్యయంతో మాతా శిశు ఆసుపత్రి నూతన భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనుల త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభదాయక పంటలు సాగు చేయాలి

### - వ్యవసాయ విస్తరణ అధికారులు

**ముధోల్, జనవరి10,సూర్య మేజర్ న్యూస్**
రైతులు లాభదాయకమైన పంటలు సాగుచేయాలని తానూర్ మండల విస్తరణ అధికారి అన్నారు. బుధవారం మండలంలోని జీవుల (కె) గ్రామానికి చెందిన దామన్ వాడ్ దత్తహరి, దామన్ వాడ్ విజయ్ అనే రైతులు సాగు చేసిన చీయ పంట పొలాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.



గంగాధర్, జె.పవన్ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాంప్రదాయమైన సోయాబీన్, శనగ పంటలు కాయడా చియ పంటలు సాగు చేసిన రైతులను అదికారులు అభినందించారు. చీయ గింజలు మంచి పోషక ఆహారమని, వీటి గింజలు ఎముకల దృఢత్వానికి సహకరిస్తాయని, బరువు తగ్గే వారికి మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పంట కేవలం తక్కువ పెట్టుబడి లో అధిక లాభాలు పొందవచ్చని, పంట సాగుకు ఎలాంటి ఎరువులు, రసాయనిక మందులు అవసరం లేదని తెలిపారు. మొక్కకు చీడపీడలు ప్రభావం ఉండదని, ఒక ఎకరానికి కేవలం 5000 (ఐదువేల) పెట్టుబడితో 120 రోజులలో యాభై వేల సంపాదన ఆర్జించవచని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, జౌలా(కె), హంగిరా గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రత్నపూర్ కాండ్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**నిర్మల్ ,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో బుధవారంకమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఎలాంటి ధృవపత్రాలులేని 65 ద్విచక్ర వాహనాలు, 15 ఆటోలు, ఐదుకార్లు స్వాధీనం చేసుకున్నారు.సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.





## కడెం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి సీతక్క

**కడెం,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును రాష్ట్ర మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు వరద గేట్లను ప్రాజెక్టు స్థితిగతులను పరిశీలించి , ప్రాజెక్టు



సీఈ శ్రీనివాసును ప్రాజెక్టు స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతు , ప్రస్తుతం 5 కోట్లతో కడెం ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నమన్నరు. పూర్తిస్థాయిలో త్వరలో ఎస్టిమేషన్ వేసి సీఎం దృష్టికి తీసుకువెళ్లి , రైతులకు రెండు పంటల సాగుకు నీరు అందే విధంగ కడెం ప్రాజెక్టును తీర్చిదిద్దుతాంమని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే కడెం ప్రాజెక్టు పరిస్థితి ఈ విధంగ తయారయిందన్నారు. కడెం ప్రాజెక్టు మరమత్తుల దృశ్య ఈ ఒక్క సంవత్సరం కడెం ఆయకట్టు రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించాంమని తెలిపారు . తాత్కాలిక మరమ్మతుల పనులను త్వరలో ప్రారంభిస్తాంమని మంత్రి సీతక్క వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజలు పున్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన నాయకులు

**ముధోల్, జనవరి10 ,సూర్య మేజర్ న్యూస్**
జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్



మంత్రి ధనసరి అనసూయ సీతక్కను ముధోల్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రిని ముధోల్ మండల కాంగ్రెస్ ఇంచార్జ్ గంగారెడ్డి తోపాటు నాయకులు శ్రీనివాస్ సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. వారితోపాటు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద

### -ఆందోళనకు గురవుతున్న రైతులు

**ముధోల్, జనవరి10 ,సూర్య మేజర్ న్యూస్**
ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలోనే నష్టపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రమైన ముధోల్తో పాటు మండలంలోని తరోడ తదితర గ్రామాల్లో అడవి పందులు మొక్కజొన్న పంటకు నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యయ ప్రయసలకు గురై లక్షల్లో పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్న పంట ఏపుగా పెరగడంతో రైతులు సంబరపడ్డారు. అయితే అడవి పందుల బెడదతో మొక్కజొన్న పంట దెబ్బతింది. తరోడాకు చెందిన ఓమేష్ అనే రైతు రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. అడవి పందులు మొక్కజొన్న పంట కు నష్టం కలిగించడంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని వాపోయాడు. మండల వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. పంట నష్టం వల్ల తమ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు వాపోతున్నారు. వానాకాలం పంట ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వకపోవడంతో యాసంగి పంటలపై ఎంతో ఆశ పెట్టుకున్నామని తెలిపారు. నష్టపోయిన పంటలకు పరిహారం అందే విధంగా చూడాలని రైతులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.



# విద్యార్థులకు షీటీంపై అవగాహన

**లక్షెట్టిపేట, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**



మహిళల రక్షణ,భద్రత షి టీం కర్తవ్యం అని మంచిర్యాల జిల్లా షీ టీం యస్. ఐ. ఓబులమ్మ తెలిపారు. లక్షెట్టిపేట నందు గల కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు షీ టీమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రావన్ కుమార్ మరియు కస్తూర్బ గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## కోడి పందాల కేసులో 09 మంది బైండోవర్

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్,**




సంక్రాంతి, కనుమ పండుగల నేపథ్యంలో చెన్నూర్ రూరల్ సర్కిల్ కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ విద్యాసాగర్ బుధవారం హెచ్చరించారు. కోడి పందాలు, జూదం వంటి వ్యసనాలు జీవితాన్ని నాశనం చేస్తాయని అన్నారు. వీటిపై నిఘా ఉంటుందని, చట్ట విరుద్ధ కార్యక్రమాలు చేస్తే సహించేదిలేదని అన్నారు. గతంలో కోడి పందెంలో నిందితులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ముందస్తు చర్యలలో భాగంగా 09 మందిని బైండోవర్ చేయడం జరిగింది అని తెలిపారు.సీఐ వెంట కోటపల్లి ఎస్ఐ సురేష్ ఉన్నారు.

## అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్ లో వేడుకగా ముందస్తు సంక్రాంతి మహోత్సవం

**నిర్మల్ ,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**

పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని ,పండుగ వైభవం చాలా గొప్పవైనదని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొన్నూర్ క్రాస్ రోడ్లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో స్కూల్లో చాలా ఆకర్షణీయంగా పలు మాస్ కమ్యూనికేషన్‌తో పాటు చేసినటువంటి "అల్ఫోర్స్ ముందస్తు మకర సంక్రాంతి మహోత్సవం" నకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాగణపతి , శ్రీ గౌరీమాత విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి ,పూలమాల వేసి పూజా కైంకర్యాన్ని నిర్వహించి వేడుకలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మకర సంక్రాంతి కంటే ముందు ,తర్వాత వచ్చే రోజులుగా పరిగణించబడు భోగి , కనుమ ప్రత్యేకత చాలా ఉన్నదని, ఈ పండుగలే సంక్రాంతి పండుగను పరిపూర్ణంగా చేస్తుందని చెప్పారు. సమాజంలో నెలకొన్న దుష్టశక్తులను ప్రారద్రోలడానికై ,భోగభాగ్యాలు సిద్ధించడానికై భోగి పండుగ రోజున ప్రత్యేక పూజలు చేస్తామని , భోగి మంటలతో చెడును ప్రారదోలి మంచిని ఆహ్వానిస్తు జీవితం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారని చెప్పారు. కనుమ పండుగ రోజు ఆడపడచులు ఒకరికొకరు నోములను పంచుకొని పసుపు బొట్టు తీసుకొని వాయినాలను ఇచ్చిపు చ్చుకోవడం సంస్కృతి సాంప్రదాయానికి ఒక గొప్ప నిదర్శనమని చెప్పారు. వేడుకలలో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కొత్తకొండ జాతర, మకర జ్యోతి దర్శనం, బొమ్మలు, పిండివంటలు, శ్రీగోదాదేవి కళ్యాణం, రైతు, వంట పోలా లు, సోదిచెప్పడం, పిట్టలదొర విన్యాసాలు, బొమ్మల కొలువు, బసవన్న చేష్టలు, కోడిపందెం చాలా అలరించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన " సంక్ రాంతి వచ్చిందే తుమ్మెద, సంక్రాంతి గొప్పదనం తెలుసుకోనే తుమ్మెద" వలు నృత్యాలు ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయ, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపుచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# గెలిచినా ఓడినా ఏఐటీయూసీ కార్మికుల పక్షమే

## బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ





**మందమర్రి టౌన్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

ఏఐటీయూసీ ఎప్పుడు గెలిచినా ఓడినా కార్మికులకు అండగా ఉంటుందని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియా కేకే 5 గని మేనేజర్ తో కలిసి ఏఐటీయూసీ నాయకులు సర్వీస్ లింకేడ్ ప్రమోషన్స్ పొందిన వారికి పత్రాలను అందజేశారు. మందమర్రి డివిజన్లో అన్ని గనుల డిపార్ట్మెంట్ లలో ఎస్ఎల్పి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాసిపేట గని విధులు నిర్వహిస్తున్న మైనింగ్ సర్దార్ మచ్చ రమేష్ గనిలో యాక్సిడెంట్ జరిగి ఇటీవల మృతి చెందడం పట్ల ఏఐటీయూసీ నాయకులు మైనింగ్ అధికారులు, కార్మికులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి న్యాయం చేస్తామని, వారికి రావలిసిన కంపెనీ బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేలా చేస్తామని, ఒకరికి ఉద్యోగం వచ్చేలా అధికారులతో చర్చించామని వారికి ఏఐటీయూసీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాదుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఆర్గనైజేన్ సెక్రటరీ గాండ్ల సంపత్, ఏరియా నాయకులు బానోత్ నాగేశ్వరావు, మేకల సంతు, ప్రేమ్ లాల్, నరేందర్, దినేష్, జువ్వజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం

## నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ




**పెంబి, జనవరి10, సూర్య మేజర్ న్యూస్:**

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని పెంబి గ్రామ సర్పంచ్ అర్గుల పూర్ణ చందర్ గౌడ్, తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్ అన్నారు. బుధవారం నేటి దిన పత్రిక సూర్య (2024) కలెండరును వారి కార్యాలయాలలో సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల పక్షాన ప్రశ్నించే పాత్రికేయ వృత్తి ఉత్తమమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పి ఆర్ ఏఈ అన్వర్,రెవిన్యూ సిబ్బంది లచ్చిరాం,రాజం,శ్రావణ్, పుండలిక్, పంచాయతీ కార్యదర్శి అనిల్,పాత్రికేయులు నారపాక రాజేందర్, వినోద్,కారోబార్ జగన్నాతం,బొక్కల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**మందమర్రి టౌన్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం మందమర్రి పాత బస్టాండ్ లో మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కొన్ని మీటర్ల మేర లారీ లాక్కు పోవడంతో మృతదేహం పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యింది. మృతుడు మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన కుంచాల ఆంజనేయులుగా (47) గుర్తించారు. ఇతనికి భార్య, ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉంది. ఇతను భవననిర్మాణ కార్మిక సంఘంలో కోశాధికారిగా ఉన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని, డ్రైవర్ ను, లారీని అదుపులోకి తీసుకున్నమని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్ర కుమార్ తెలిపారు.

## ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ సాధనకు ఎస్టీయూ కృషి

### ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్

**ముధోల్, జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**




ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధన దిశగా ఎస్టీయూ ఎంతో కృషి చేస్తుందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్ అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు, పెండింగ్లో ఉన్న ఎస్జిటి, భాషా పండితుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎస్టీయూ సంఘం క్యాలెండర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్, రాష్ట్ర కార్యదర్శి టి. గంగాధర్, నాయకులు బాజి రెడ్డి, బి.గంగారావు, టక్కర్ రమేష్, రవి జాదవ్, గంగాధర్, ప్రసాద్, నారాయణ, వసంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముధోల్ శిశుమందిర్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ముధోల్, జనవరి10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొగ్గల పోటీ నిర్వహించారు. సాంస్కృతిక వేషధారణతో నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులు, ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న ఆర్& ఆర్ భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్

**మందమర్రి టౌన్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో పెండింగ్ లో ఉన్న ఆర్&ఆర్ భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఉన్నత అధికారులను అదేశించిన మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్. బుధవారం మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, మంచిర్యాల, బెల్లంపల్లి మందమర్రి ఆర్డీవోలు %ది% మండల తహసీల్దారులతో అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణిలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ సంబంధిత ఆర్డీవోలకు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవో లు, మందమర్రి, జైపూర్ తహసీల్దారులు, సింగరేణి ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం..సర్పంచ్ పెందుర్ పవన్

**వాంకిడి,జనవరి10,సూర్య మేజర్ న్యూస్:**

క్రీడాలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ఖమాన సర్పంచ్ పెందుర్ పవన్ అన్నారు. బుధవారం మండలంలోని లింబరావు గూడ జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు యువత ఎలాంటి క్రీడా పోటీలు నిర్వహించడంహర్షణీయమని తెలిపారు. క్రీడ స్ఫూర్తితో ఆడి పోటీల్లో క్రీడాకారులు గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు లింబరావు .రసూల్. కిషన్.హన్మంత రావు. నరేష్. టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. ఎంపీపీ ముండే విమలబాయి

**వాంకిడి,జనవరి10, సూర్య మేజర్ న్యూస్:**

చదువుతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ ముండే విమలబాయి అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో భేటీ బచావో.బేటీ పడాలో కార్యక్రమంలో భాగంగా మెగా వైద్యశిబిరం నిర్వహించగా ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు అంతకు ముందు విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి. అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే వైద్యాధికారి నాగేంద్రర్. హెచ్ ఈవో రవిదాస్. పాఠశాల .వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి టికెట్ రేసులో కొయ్యల ఏమాజీ

**బెల్లంపల్లి జనవరి 10 సూర్య మేజర్ న్యూస్**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి టికెట్ తనకు కేటాయించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి చేశారు. తాను గత పది సంవత్సరాలుగా ప్రజల్లో ఉండి వారి సమస్యలపై పని చేస్తున్నానని తెలిపారు. పని చేసే వారికి కాకుండా ప్రజలతో సంబంధం లేకుండా పార్టీ ఫండ్ కోసం వచ్చే వారికి, పార్టీతో సంబంధం లేని వారికి టికెట్ ఇస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు వచ్చాయో రెక్టిపై చేసుకోవాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో నేతకని కులస్థుల ఓట్లు సుమారు మూడు లక్షల వరకు ఉన్నాయని చెప్పారు. కావున పెద్దపల్లి ఎంపీ టికెట్ తనకే ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యులు ఎంపి డాక్టర్ లక్ష్మణ్ బండి సంజయ్ కుమార్, ఈటెల రాజేందర్, డీకే.అరుణ, రాష్ట్ర ఇంఛార్జి లు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, అరవింద్ మీనన్, మురళీధర్ రావులను కలిసి విజ్ఞప్తి చేశారు.

## సమస్యల పరిష్కారం కొరకు పకడ్బందీ చర్యలు

### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి,జనవరి10,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక దివ్యాగార్డెన్లో బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా, వైద్యం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధిహామీ పనులు, దళిత బంధు పథకం,గుడుంబా,గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల వారి పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల సమస్యల పై కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు.జడ్పీ చైర్పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని రంగాలలో ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో జిల్లాను ముందు వరుసలో ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు.అనంతరం చైర్పర్సన్ జిల్లా పాలనాధికారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సీఈవో సుదీర్, జిల్లా అధికారులు, ఎంపీపీ, జట్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

### -నిర్మల్ జిల్లా విద్యాధికారి డా.ఎ.రవీందర్ రెడ్డి

**నిర్మల్,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు పాఠ్య అంశాలతో పాటు నైతిక విలువలు మరియు దేశభక్తిని పెంపొందించే అంశాలతో కూడిన విద్యను అందించాలని నిర్మల్ జిల్లా విద్యాధికారి డా.ఎ .రవీందర్ రెడ్డి అన్నారు.డిఈఓ ఛాంబర్ లో బుధవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన కాలమానిని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి,నైతిక విలువలు పెంపొందించే విధంగా దేశభక్తులు,ఆధ్యాత్మిక ప్రదేశాల చిత్రాలతో కూడిన కాలమానిని రూపొందించడం అభినందనీయమని అన్నారు.ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఓ లు నర్సయ్య,ప్రవీణ్,లింబద్రి,తపస్ బాధ్యులు నవీన్ కుమార్,సుదర్శన్,జి.రాజేశ్వర్,వాసుదేవ రెడ్డి,అజయ్, ఆర్.రాజేశ్వర్,బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వం, యువత మానసిక ఉల్లాసం కోసం, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి - శ్రీరాంపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కే . రాజేష్

**శ్రీరాంపూర్, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్:**



శారీరక దృఢత్వం, యువత మానసిక ఉల్లాం కోసం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని శ్రీరాంపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కే .రాజేష్ తెలిపినారు.కేశే వంటకాల మల్లారెడ్డి స్మరకర్థం కృష్ణ కాలనీలోని శాంతి స్టేడియంలో జరుగుతున్న ఓపెన్ టోర్నమెంట్కు ముఖ్య అతిథిగా శ్రీరాంపూర్ సబ్ -ఇన్స్పెక్టర్ కే రాజేష్ హాజరు అయ్యి టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతు యువత మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా దృఢత్వాంగ ఉండటం కోసం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల వల్ల శారీరకంగా ఆరోగ్యం కలుగుతుంది అని అన్నారు.

## నష్టపరిహారం పొందేందుకు ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వినీత

**మంచిర్యాల,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్ :**

కార్మిక శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు కాబడిన అసంఘటిత రంగ కార్మికులు నష్టపరిహారం పొందేందుకు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వినీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఆగస్టు 26, 2021న ఈ-శ్రమ్ పోర్టల్ ప్రారంభించడం జరిగిందని, ఇందులో నమోదు కాబడిన కార్మికులకు ప్రమాద భీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు 2 లక్షల రూపాయలు, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికి 2 లక్షల రూపాయలు, పాక్షిక అంగవైకల్యం కలిగిన వారికి 1 లక్ష రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 31, 2022 కంటే ముందు ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకున్న వారిని నష్టపరిహారం పొందేందుకు అర్హులుగా పరిగణించడం జరుగుతుందని, నిబంధనల మేరకు పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలు నష్టపరిహారం పొందేందుకు దరఖాస్తుదారు ఆధార్కార్డు, యు.ఎ.ఎన్. కార్డు, మరణ ధృవీకరణ పత్రం, మృతి కారణాన్ని నిర్ధారించే మెడికల్ సర్టిఫికెట్, ఎఫ్.ఐ.ఆర్., పంచనామా, పోస్టుమార్టం నివేదిక సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. అంగవైకల్యం పొందినట్లయితే దరఖాస్తుదారు ఆధార్కార్డు, యు.ఎ.ఎన్. కార్డు, వైకల్యాన్ని నిర్ధారించే ఆసుపత్రి రికార్డు, ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థల నుండి జారీ చేయబడిన దివ్యాంగత్వ ధృవీకరణ పత్రం, సంబంధిత ప్రభుత్వ శాఖచే జారీ చేయబడిన దివ్యాంగ గుర్తింపు కార్డు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. నష్టపరిహారం పొందేందుకు సంబంధిత అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని 2వ అంతస్తులో ఎస్-8లో గల జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవపత్రాలు జతపరిచి అందజేయాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.